## యూదులులో పురుషులు తమ్ముని స్త్రీలుగా చేయనందున దేవునిని స్తుతిస్తారా?

**Key Term**
***Beraka*** **Blessed**

అవును, వారు అలా చేస్తారు! యూదులు
ప్రతిరోజు బెరాకాను ప్రార్థిస్తారు. బెరాకా అంటే "స్తోత్రం" అని అర్థము.
**ఇవి ఆ మాటలు:**
నీవు నన్ను ఒక అన్యుడుగా చేయనందకు **స్తోత్రం.**
నీవు నన్ను ఒక స్త్రీగా చేయనందుకు **స్తోత్రం.**
నీవు నన్ను చదువురానివ్యక్తిగా (లేక బానిసగా) చేయనందుకు **స్తోత్రం.**

- T. Berakhot 7.16-18

**సువార్త నాగరికతను మారుస్తుంది!**
యూదా సాంప్రదాయ ప్రార్థనలను పౌలు గుర్తెరిగియున్నాడు. యూదులు ప్రతిరోజు నిద్రలేవగానే తాము  స్త్రీలుగా అన్యులుగా బానిసలుగా జన్మించనందునుబట్టి దేవునిని స్తుతిస్తారని పౌలుకు తెలుసు. యేసు సువార్తలో వున్న వాస్తవము మరియు క్రీస్తు సమస్తాన్ని ఏ విధంగా మారుస్తుడో అనే సత్యాన్ని పౌలు గ్రహించియున్నాడు. సాంప్రదాయ సిద్ధాంతపరమైన బెరాకాను అనుసరిస్తున్న యూదుల విషయమై పౌలు (గలతీ.26-29)లో ఈ విధంగా వ్రాసాడు:

"యేసుక్రీస్తు నందు మీరందరూ విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో **యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరూ ఏకముగా వున్నారు**. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాముయొక్క సంతానమైయుండి వాగ్ధాన ప్రకారము వారసులైయున్నారు"

**శాశ్వతమైన వారసత్వము**
యూదుల సాంప్రదాయాలు ప్రజలను వారియొక్క జాతిపరమైన, సామాజిక హెూదా, లింగబేధమును బట్టి మనుష్యులను తరగతులుగా విభాగించాయి. యూదులుగా వుండుట గొప్ప స్వాతంత్ర్యానికి సూచన. వారిలో పురుషుడు ఉన్నతశ్రేణికి చెందినవాడు.  అన్యులు యూదామతాన్ని అవలంభించుట, బానిసలకు స్వేచ్ఛ లభించుట వంటివి వుండేవి.  స్త్రీలెన్నటికి  (ఆధునిక వైద్యపరముగాగాని లేక సాంకేతిక విజ్ఞానముద్వారాగాని) పురుషులతో సమానులు కానేరరు. బెరాకా పద్ధతి స్త్రీలను ఎల్లప్పుడు పక్షపాతధోరణిలోనే వుంచేసింది. బెరాకా మార్పును గూర్చిన పౌలు ప్రవచనములో,  క్రీస్తుద్వారా తెరువబడిన ప్రవేశ ద్వారమందు అందరూ స్వేచ్ఛాపరులై ఆశార్వాదమునకు అర్హులయ్యారు.